# ప్రార్థన
# 5

## నమూనా

మన మూల వాక్యము తెలిసినదే: "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థ పరచుదును" (2 దినవృ. 7:14; KJV). ఈ లేఖన భాగము ఒకప్పుడు వ్యాప్తిలో ఉన్నది. నేడే అది అరుదుగా ఉపయోగించబడుతుంది. అది ఉపయోగింపబడినప్పుడు సాధారణంగా దేశభక్తితో అది జతచేయబడుతోంది. సందర్భము ప్రార్థన. సొలొమోనుచే కట్టబడిన దేవాలయం ప్రతిష్ఠించబడింది. అది ఇశ్రాయేలులో గొప్ప దినాలలో ఒకటి. 2 దినవృ. 6లో, సొలొమోను "దేవాలయపు ప్రార్థన" చేశాడు. దేవుడు ఆ ప్రార్థనను ఆలకించి అంగీకరించాడు! దేవుని ప్రత్యుత్తరం 7వ అధ్యాయంలో ఉంది. దాన్ని తెలిసికొన దానికి చదువు. ప్రార్థన యొక్క బైబిలు తత్వాన్ని ఈ లేఖన భాగం బయలుపరచుతుంది. నిజంగా, 2 దినవృ. 7:14 – ఒక వచనంలో చెప్పబడిన ప్రార్థనయై ఉంది.

ఆరాధనలోను, ప్రార్థనలోను రూపానికి లేక నమూనాకు విలువ ఉంది. నేడు యిది ప్రాథమికంగా విడిచిపెట్టబడింది. ప్రార్థనకు నమూనా ఉంది. దేవాలయపు ప్రతిష్ఠ సమయంలో అన్ని గోత్రములలో నిలిచియున్న యాజకులను పెద్దలను సొలొమోను పిలిపించాడు. అవసరమైనవి అమర్చబడ్డాయి. ఆ దినం పరిశుద్ధమైన దినంగా ప్రకటింప బడింది. నమూనాకు దాని స్థానముంది. దేవుడు క్రమమునకు దేవుడైయున్నాడు. ఇశ్రాయేలీయులు ఏకంగాను, సమాధానంగాను ఉన్నారు.

(1) **"నా పేరు పెట్టబడిన జనులు ..."** ప్రార్థన దేవుని పిల్లలయొక్క ప్రత్యేకమైన ఆధిక్యతయైయుంది. దేవుడు అన్యుల మనవి ఆలకించిన సమయాలు లేకుండపోలేదు – అయితే అవి ప్రత్యేకమైన సందర్భాలు,[1] ప్రార్థన దేవుని కుటుంబం కొరకు ఉద్దేశింపబడింది. "యేసు నామమున ప్రార్థన" అనే అంశాన్ని మనం చదివేటప్పుడు తరచుగా యిది అలక్ష్యం చేయబడుతుంది. దేవుడు తన పిల్లల మనవి విని జవాబిస్తాడు. మన మూలవాక్యము యెరూషలేము దేవాలయ సందర్భంలోనిది. దేవుని ఆరాధించడానికి దేశం కూడి వచ్చింది. ఇది ప్రార్థనకు స్థలమై ఉంది.

(2) **"తమ్మును తాము తగ్గించుకొని"** ప్రార్థన యొక్క పాఠశాలలో ప్రతి మెట్టును ప్రాముఖ్యమైనదే. ప్రార్థనకు ముందు తగ్గింపు రావాలి. ప్రార్థనకు ముందు మారుమనస్సు వస్తుంది. గర్వం ప్రార్థించలేదు. దేవుని యొక్క సజీవ ప్రత్యక్షత మీద మన లేఖన భాగం

దృష్టిని నిలుపుతోంది. దేవాలయ ప్రతిష్ట సమయంలో, "అతి పరిశుద్ధమైన స్థలానికి" దేవుని ప్రసన్నత వచ్చింది. దేవుడు! దేవుని మహిమ! ఇది ప్రార్థనకు ఆరంభం. దేవుని ప్రసన్నతను చూడడం ఆరాధన, ప్రార్థనలను ఉపక్రమింపజేస్తుంది. యేసు వింతైన స్వభావం తగ్గింపు. తగ్గింపును గ్రీసు దేశస్థులు తృణీకరించారు; దాన్ని బలహీనతగా వారు భావించారు. తగ్గింపు ఆధారపడడమైయుంది. తగ్గింపు నిస్సహాయతను ఒప్పుకొనడమై యుంది. తగ్గింపు నిష్కపటమైనది, వాస్తవమైనది.

(3) **"ప్రార్థన చేసి"** అక్కరలో ఉన్న ప్రజలు ప్రార్థిస్తారు. పశ్చాత్తాపపడిన ప్రజలు ప్రార్థిస్తారు. పునరుజ్జీవానికి, దిద్దుబాటుకు ప్రార్థన పునాదియైయుంది. ఉజ్జీవం ప్రార్థన వలననే వస్తుంది. "మొదటిగా ప్రార్థించు!" విడిచి పారిపోవద్దు, దాగ వద్దు, నిందవేయ వద్దు, కాదనవద్దు, జగడమాడవద్దు – ప్రార్థించు! "సంగీతాన్ని ఎదుర్కో!" "దేవుని యెదుటికి నిర్మలంగారా!" మనం పడిపోవాలని దేవుడు కోరడు; ఒకవేళ మనం పడినట్టయితే, తిరిగి రమ్మని ఆయన కోరుతున్నాడు! ఆహా, ఎలాటి దేవుడు!

(4) **"నన్ను వెదకిన యెడల"** ఇది రమ్యమైన ప్రతిపాదన. దీనిని ధ్యానించు! "నా చట్టాన్ని వెదకిన యెడల"; "సంఘంలోనికి మరల వచ్చినట్టయితే"; "కొద్ది వారాలు నమ్మకంగా ఉన్నట్టయితే" అని ఆయన అనలేదు. "నన్ను వెదకిన యెడల" అని ఆయన అన్నాడు. అనేకులకు దేవుని "బహుమానాలు" కావాలి కాని ఆయన ప్రసన్నత అక్కర లేదు! కోరబడాలని దేవుడు కోరుకుంటాడు. నిజమైన ప్రార్థన మనం దేవుని వెదకేదైయుంది. ఆయన మనకు కావాలి. దేవుని ప్రసన్నతలోనికి రావడానికి అలవరచుకో.

(5) **"తమ చెడు మార్గములను విడిచినయెడల"** పాపి మారుమనస్సు పొందాలి. పాపులు తమ పాపములనుండి మరలాలి. దేవుడు "చౌకబారు కృపను" ఇవ్వలేదు; పాపానికి లైసెన్సు లేదు. పాపము పాపమే. మరియు నశించినవారు శిక్షింపబడుతారు.

(6) **"స్వస్థపరచుదును."** పాపులు క్షమింపబడతారు; దేశం కూడా స్వస్థపరచ బడుతుంది. మనం లోపంగా ఉన్నప్పుడు, పడిపోయినప్పుడు సహితం, తిరిగిరమ్మని దేవుడు కోరుతున్నాడు. దేవుడు మన మొరను ఆలకించి మనలను క్షమిస్తాడు. మన మూలవాక్యం గొప్ప వాక్యం. చదువుతూ ఉండు. మారుమనస్సు పొందేవారు రక్షింప బడతారు; మారుమనస్సు పొందనివారు శిక్షింపబడతారు. దేవుడు తన హెచ్చరికల నిస్తున్నాడు. దేవుని యొక్క వాగ్దానాలు ఎంత నిజమైనవో, ఆయన హెచ్చరికలు అంత న్యాయమైనవి. దేవుడు తన వాగ్దానాలన్నిటిని నెరవేర్చుతాడు. వినయంగలవారు దీవించబడతారు; పాపులు రక్షింపబడుతారు. దేవుడు సొలొమోనుకు దేవాలయం వద్ద యిచ్చిన సమాచారం యిది.

# ప్రార్థనకు ఆటంకాలు

## (యాకోబు 4:14)

"... మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు ..." (1 పేతురు 3:7).

ప్రార్థించేవారికి గొప్పవి జరుగుతాయి! విశ్వాసులు ప్రార్థించినప్పుడు, దేవుడు ఏదో ఒకటి చేస్తాడు! ప్రార్థన దేవుని మన లోకంలోనికి ఆహ్వానించి, అనుమతించడమైయుంది! "మనం ఎందుకు అధికంగా ప్రార్థన చేయలేదు?" అని మన నిత్యత్వమంతటిలో అడుగుకొంటాం. దేవుని వాక్యము దాని పని జరిగిస్తుంది; ప్రార్థన దాని పని జరిగిస్తుంది. నా పరిచర్యలో ప్రార్థన అతి బలహీనమైన పరిణామమైయుంది. మనమందరం ప్రార్థించాలని. శ్రేష్ఠంగా ప్రార్థించాలని కోరతాం. అయినా మన మహా గొప్ప విఫలాలు ప్రార్థనలోనే జరిగాయి.

మనం కొద్దిగా ప్రార్థిస్తాం లేక అసలు ప్రార్థించం. మనం ప్రార్థించినప్పుడు, "వ్యర్థమైన ప్రార్థనలు" ఉంటాయి. అపవాది మనకు ఆటంకాలు కలిగిస్తాడు! అనేక విషయాలు మన ప్రార్థనలకు అంతరాయం కలిగిస్తాయి. దీన్ని మనం ఎరగాలి, అంగీకరించాలి, దిద్దుకోవాలి. మన ప్రార్థనా ఎదుగుదలలో మనకు ఆటంకాలు కలిగించేది ఏది?

### ప్రార్థన అనేక విషయాలతో గుమి కూడినది

మనం "చాలా బిజీగా" ఉండడం వాస్తవం. మంచిది వచ్చి అతి శ్రేష్ఠమైన దాన్ని పెరికివేసింది! మనం మన దినచర్యలతో బహు బిజీగా ఉండిపోతాం. కుటుంబానికిగాని, సంఘానికి గాని, ప్రార్థనకు గాని, లేక దేవునికి గాని, మనకు సమయముండదు! మన ఉద్దేశాలు మంచివే. మనం ప్రార్థించగోరతాం అయితే దానికి తగిన స్థలంగాని, సమయంగాని కుదరదు. సాతానుకు మన సమస్యలను అనుకూలం చేస్తాం. "తొందరలో" లోతైన ప్రార్థనను నీవు ఎన్నడు ఎరుగలేవు. ఇది స్నేహానికి, కుటుంబానికి, దేవునికి కూడా అవమానమే.

మనం యిష్టపడినప్పుడు దేవునితో మాట్లాడుకునే అవకాశం ఉంది. దేవుని ఫోను ఎన్నడు బిజీగా ఉండదు! ఎంత గొప్ప అవకాశమును, భాగ్యమునైయుంది! మరోవైపు ఎంతటి శోధన! దేవుని మన దయవద్ద నిలపాలనుకుంటాం. ప్రార్థన మన సమయంలో మన షరత్తులమీద. దేవునికి కేవలం "ముక్కలు" మాత్రమే యిస్తాం. దేవుడు అందరికి కడపట, అత్యల్పం! అవును, జీవితం కొన్నిసార్లు మన స్వాధీనాన్ని అధిగమించినదై యుండవచ్చు. ఏదియెలాగున్నా, ప్రార్థనలో మనం ఒక ఒప్పగింత చేసికోవాలి. మనం తింటాం. మనం నిద్రపోతాం, మనం ప్రార్థిస్తాం. మనం ప్రార్థించడానికి సమయం, స్థలం కావాలి. ప్రార్థన మొదటిదైయుండాలి. మొదటిగా ప్రార్థించు! ప్రార్థన పని – కష్టమైన పని. ఆలకించి వేచియుండడానికి మనం అనుదినం ఆగాలి అని ప్రార్థన

అధికార పూర్వకంగా కోరుతుంది. మనం ఎంత బిజీగా ఉంటే, అంత ఎక్కువగా ప్రార్థించాలి.

## సిద్ధపాటు లేమి

సిద్ధపాటు అతి ప్రాముఖ్యమయ్యింది. అయినా సాధారణంగా నిర్లక్ష్యం చేయబడుతుంది. ప్రార్థనలోనికేగాని నిత్యత్వపు ప్రాధాన్యతగల మరి దేనిలోనికేగాని త్రోసికొని పోకూడదు. కోచ్ బడ్ విల్కిన్సన్ జ్ఞానంగా యిలా తెలిపాడు: “అది చిత్తం కాదు, జయించుటకైన చిత్తాన్ని సంపాదించుకునేది; అది చిత్తాన్ని సిద్ధపరచుకొనేది.” గొప్పవి గొప్ప సిద్ధపాటును కోరతాయి. గొప్ప వివాహాలకు ఎక్కువైన సిద్ధపాటు అవసరమైయుంటుంది. దేవుని కలిసికోవాలనుకుంటే, ఒక్కడు తన్ను శుద్ధునిగా చేసికోవాలి.

పొలంలో బాలుడుగా, “సిద్ధపాటు కఠినమైన భాగమని” నేను నేర్చుకున్నాను. దడి కట్టడానికి ఒకడు అనేకమైన వస్తువులను సమకూర్చుకొనవలసియుంది. సామాగ్రిని ట్రాక్టర్లమీద వేసికొని, చెట్ల కొమ్మలను కత్తిరించి, గుంటలు త్రవ్వాలి. దడి కట్టడం సులభమైన భాగం. మన ప్రార్థనలలో చాలా ఎక్కువైనవి పూర్తిగా సిద్ధపాటులేనివే. అన్యజనులు “వ్యర్థమైన మాటలు వచిస్తారు” (మత్తయి 6:7).

మన ప్రార్థనలు అలవాటు చొప్పున వల్లించే వట్టి నిష్ప్రయోజనమైన పలుకులై యుంటాయి. మన బహిరంగ ప్రార్థన సిద్ధపడునదైయుండాలి! జ్ఞాపకానికి సహాయపడేలా నోట్సు సిద్ధపరచుకోవాలి. కొన్ని విషయాలు అతి ప్రధానమైయుంటాయి. “సిద్ధపాటు కఠినమైన భాగం” మనం సిద్ధపడడంలో తప్పిపోతాం గనుక ప్రార్థించడంలో మనం తప్పిపోతాం! సిద్ధపడకపోవడం మన ప్రార్థనలకు అంతరాయం ఔతుంది.

## ప్రార్థించని ప్రార్థనలు

అనేకులు “జవాబురాని ప్రార్థనల” విషయమై ఆందోళన చెందుతారు. నిజమైన సమస్య “ప్రార్థించని ప్రార్థనలలో ఉంది.” “దేవుని అడుగనందున మీకేమియు దొరుకదు” (యాకోబు 4:2). మన గొప్ప అపరాధము, పాపము ప్రార్థించక పోవడం. మనం పొందేదానికంటె ఎంతో అధికంగా దేవుడు మనలను దీవించగోరుతున్నాడు. ప్రార్థించక యుండటంలో మనం దేవుని దీవెనలు పొందకపోవడమేగాక, మనం పాపము చేసినవారం కూడా ఔతాం! మనం విసుకక నిత్యము ప్రార్థన చేయవలెనని ప్రభువైన యేసు తెలియజేశాడు (లూకా 18:1). ప్రార్థించని ప్రార్థనలు అతిశయముతో కూడినవై యుంటాయి. అడిగేవరకు దీవెనలు యివ్వబడవు. అడుగుడి ... వెదకుడి ... తట్టుడి! ప్రార్థించుడని దేవుడు మనలను ఆహ్వానిస్తున్నాడు, కోరుతున్నాడు, బతిమాలుతున్నాడు!

తండ్రులు తమ బిడ్డలను దీవించగోరతారు. తమ పిల్లలు తమ్మును అడగాలని వారు కోరుకుంటారు. “... మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవుల నియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును” (లూకా 11:12, 13). మనం కేవలం అడుగం! మన అవసరతలు బహు పెద్దవనిగాని, బహు చిన్నవనిగాని మనం తలంచుతాం!

తీర్చడానికి దేవుడు ఆసక్తి కలిగియున్నాడు. విశ్వాసులుగా, మనం దేనినైనా దేవుని అడగడానికి మనకు హక్కు ఉంది. పని చేయకుండ ప్రార్థించడం మృతం, ప్రార్థనలేని పనులు కూడా మృతమే. "తమ మోకాళ్లమీద" ఉన్నట్టు దేవుడు క్రైస్తవులను కనుగొని నప్పుడు, దేవుని శక్తి దిగివస్తుంది.

## పాపము - పాపము - పాపము

గాఢమైన ప్రార్థన సరిగా ఆలోచించే, సరిగా జీవించేవారినుండి మాత్రమే వస్తుంది. నిజమైన ప్రార్థనకు పునాది దేవునితో సరియైన సంబంధం కలిగియుండడమే. మనం రక్షింపబడాలి – నశించిపోకూడదు. మనం దేవుని పిల్లలమైయుండాలి, సాతాను పిల్లలమై యుండరాదు! ప్రార్థన, అవిధేయత రెండును మిళితం కావు! దేవుడు కొన్ని ప్రార్థనలకు బదులివ్వడని ముప్పైకంటె ఎక్కువ సార్లు మనం లేఖనాల్లో చూస్తాం. సాధారణంగా, సమస్య పాపమే.

> భక్తిహీనులకు యెహోవా దూరస్థుడు నీతిమంతుల ప్రార్థన ఆయన అంగీకరించును (సామె. 15:29).
>
> **ప్రభువు** కన్నులు నీతిమంతులమీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి గాని **ప్రభువు** ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది (1 పేతురు 3:12).
>
> మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయనవలన మనకు దొరుకును (1 యోహాను 3:22).

ఈ లేఖన భాగాలు సరళంగాను, తేటగాను ఉన్నాయి. ఆయన మాట వినడానికి మనం నిరాకరించినప్పుడు, దేవుడు మన మనవిని నిరాకరిస్తాడు. పాపము ప్రార్థన చేయకుండ మనలను దూరం చేస్తుంది. ఏదియేమైనా, జాగ్రత్త. మంచితనం లంచం కాదు! ప్రార్థన రాయబారం నడపడం కాదు. దీవించబడడానికి ఒకడు సత్క్రియ చేయడు. దేవుడు మంచివారిని ఉచితంగానే దీవిస్తాడు. కేవలం మంచివారు మాత్రమే దీవించబడే స్థితిలో ఉంటారు. తన మనవులను దేవుడు వినేలా చేసే హక్కును నరుడు సంపాదించుకోలేడు. దేవుడు ప్రార్థనపై ఆధార పడలేదు, కేవలం తగ్గింపుగల ప్రజలు మాత్రమే దేవుని హృదయానికి అనుకూలులైయుంటారు.

## అనుమానం

మనం ప్రార్థించేటప్పుడు, మనం విశ్వసించాలి. విశ్వాసపు పలుకే ప్రార్థన. అంటే పలకడం. "అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను" అని మనకు యాకోబు చెప్పాడు (యాకోబు 1:5, 6). "కావున ప్రతి స్థలమందును పురుషులు కోపమును సంశయమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను" (1 తిమోతి 2:8). ప్రార్థనలో అతని "తల క్రిందికి దించబడియున్నప్పుడు" మనుష్యుడు "పైకి చూస్తాడు." వర్షం కొరకై పొలాల్లో ప్రార్థన చేయ వెళ్లినవారితో ఒక వృద్ధ సహోదరి

తన గొడుగు తీసికొనిపోయిన కథను మనమందరం విని సంతోషిస్తాం! మనం ఎదురుచూడని విషయాలను గూర్చి ప్రార్థించడం మాత్రమేగాక, – మనం నిజంగా కోరుకొనని సంగతులను గూర్చి కూడా ప్రార్థిస్తాం! తమ భర్తలు క్రైస్తవులుగా మారాలని స్త్రీలు ప్రార్థిస్తారు. అయినా వారు మారుమనస్సు పొందాలని కోరరు లేక దానిని ఎదురు చూడరు. సిద్ధపాటుగాని, నమ్మకమైన హాజరుగాని లేకుండగానే ఉజ్జీవంకొరకు సంఘాలు ప్రార్థిస్తాయి.

దేవుడు మంచివాడు. యేసు నామమందు విశ్వాసంవలన దేవునివద్దకు వచ్చిన వాడెవడును ఉపకారము లేక సహాయం పొందకుండ పోడు – లేక ఎక్కువగానే పొందవచ్చు కూడా. ఎల్లప్పుడు వారు అడిగిందే పొందుతారనే కాదు – కాని వారికి అవసరమైన దానిని పొందుతారు. ఆహా ఎలాటి రక్షకుడు! ఆయన వారి దేహాలను బాగు చేయడం మాత్రమే కాదు, ఆయన వారి ఆత్మలను కూడా రక్షించాడు! ఇశ్రాయేలీయులు దేవునివైపు తిరిగినప్పుడు, ఆయన వారిని దీవించాడు. విశ్వాసంతో ప్రార్థన చేసిన ఎవనినైనను దేవుడు నిరాకరించినట్టు బైబిల్లో లేదు. తన ముల్లు తొలగిపోవాలని పౌలు ప్రార్థించినప్పుడు సయితం, దేవుడు అతనికి అంతకంటె అతి శ్రేష్ఠమైన కృపను అనుగ్రహించాడు (2 కొరింథీ. 12). దేవుడు మనకు ఏది అనుగ్రహించాడో దానికి మనం కృతజ్ఞత కలిగి లేనప్పుడు, ఆయన మనకు యింకా అధికంగా ఎందుకు యివ్వాలి? మనం ద్విమనస్కుల మైనట్టయితే, దేవుని యొద్దనుండి ఏమీ ఎదురు చూడనవసరం లేదు (యాకోబు 1:6–8). హెబ్రీ. 4:3లో ఒక గొప్ప ఆలోచన బయలుపరచబడింది: "కాగా జగత్పునాది వేయబడినప్పుడే ఆయన కార్యములన్నియు సంపూర్తియైయున్నను ఈ విశ్రాంతినిగూర్చి – నేను కోపముతో ప్రమాణముచేసినట్టు వారు నా విశ్రాంతిలో ప్రవేశింపరు అని ఆయన చెప్పిన మాట అనుసరించి, విశ్వాసులమైన మనము ఆ విశ్రాంతిలో ప్రవేశించు చున్నాము." లోకాన్ని ఆయన నిర్మించక ముందే మానవ ప్రతి అవసరానికి దేవుడు జవాబును ఏర్పాటు చేసియున్నాడు! విశ్వాసం లేనివారు ప్రార్థనను వ్యర్థం చేస్తారు.

పని చేయడానికి, ఆలోచించడానికి, కనిపెట్టడానికి, శ్రమపడడానికి, కానుకలు సమర్పించడానికి ప్రార్థన బదులు కాదు. అలాటి ప్రయాసలన్నిటికి ప్రార్థన బలం చేకూర్చుతోంది. నీ సొంత శక్తివలన నీవు ఏదీ సాధింపలేకపోవచ్చు. అయినా నీ శక్తివంచన లేక పని చేయకుంటే, దేవుడు నీకు ఎక్కువగా యివ్వడు. ప్రార్థన నిస్సహాయులకు.

ప్రార్థన మరియు లక్ష్యసాధన అనే తలంపు రెండు మిళితం కావు. నీవు కృతజ్ఞత కలిగి యితరులతో పంచుకొనగల దానికంటె అధికంగా నీవు దేవుని ఏదియు అడుగవద్దు. నీవు అవిశ్వాసివై అపనమ్మకస్థుడవైయుండి నీ పరిస్థితులలోనికి దేవుని దుముకుమని కోరకు! సందేహంనుండి నీ "ప్రార్థనా – పగులుడును" తొలగించుకొమ్ము. నీ సొంత హృదయాన్ని వెదకు – నీవు అడిగేదానిని సంపూర్ణంగా ఎదురు చూస్తావా?

## ఇతరులను క్షమించడం

అతి స్వభావికంగా మరిచిపోయే విషయాలలో ఒకటి యితరుల పట్ల మన వైఖరి. ఇతరులకు మనలను మనం వేరుచేసికొని దేవునితో మనం సరిగా ఉండలేం. ఇతరులను

మనం ఎలా చూస్తామో చాలవరకు దేవుడు మనలను అలాగే చూస్తాడు. ఇతరులతో మంచిగా వ్యవహరించు. హృదయపు ఈ సమస్య గర్వం. మనం గర్వంగా ఉన్నప్పుడు, ద్వేషంతో, అసూయతో యితరులను చూస్తాం. ప్రజలను మన స్వప్రయోజనం కొరకు వినియోగించు కుంటాం. ప్రార్థన నిస్సహాయులకొరకని మనం ముందుగా నేర్చుకొనినందున, అలా ఆధారపడడం సమస్త చెడు కార్యాలనుండి మనలను తప్పిస్తుంది. మనమందరం పొట్టనింపుకోడానికి, ఒకరికొకరం యాచించే భిక్షగాండ్లవంటివారం. మనకందరికి దేవుడు అవసరం కనుక మనం ఒకరి కొకరం అవసరం. మానవ బాంధవ్యాల యొక్క విలువను గూర్చి మత్తయి 5, 18లు గొప్పగా నొక్కి చెప్పుతాయి. సహోదరులు సహోదరులతో సంఘర్షణలో ఉంటే వారి ప్రార్థనా జీవితాలు బాధింపబడతాయి.

"ఉండడానికి లేక ఉండకపోవడానికి" అని షేక్స్పియర్ అన్నాడు: "క్షమించడానికి లేక క్షమించకపోడానికి" అని ప్రభువైన యేసు అన్నాడు.

> మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును (మార్కు 11:25).
>
> మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు (మత్తయి 6:14, 15).
>
> దరిద్రుల మొఱ్ఱ వినక చెవి మూసికొనువాడు తాను మొఱ్ఱపెట్టునప్పుడు అంగీకరింప బడడు (సామె. 21:13).

ఆరాధనకు ముందు సమాధానపడాలని ప్రభువు మత్తయి 5లో బోధించాడు. క్షమించనివాడు తాను దాటవలసిన వంతెనను తానే కూల్చుకున్నవాడై ఉంటాడు. మనం క్షమించకపోతే, దేవుడు మనలను క్షమింపడు. పరపక్ష ద్వేషం, పగ, దురభిప్రాయం అనేవి కూడా క్షమాపణను అడ్డగిస్తాయి. ఇతరులకు మనం ఏమి చేయ నిరాకరిస్తామో, దానినే చేయమని మనం దేవుని అడుగుతామా?

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.<br>
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.<br>
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి."

---

సూచనలు

[1]దేవుడు కొర్నేలీ ప్రార్థన ఆలకించినట్లు చెప్పబడింది (అపొ. 10:4). [2]George Scriven, "What a Friend We Have in Jesus" - ACU Press, Abilene, Texas అనుమతితో ప్రచురింపబడింది.